క్లుప్తంగా

'వైఎస్సార్ బీమా' పేదలకు వరం

కణేకల్లు: వైఎస్సార్‌బీమా పేదలకు ఓ వరమని కణేకల్లు పట్టణ వైఎస్సార్‌సీపీ కన్వీనర్ టి.కేశవ రెడ్డి అన్నారు. ఇటీవల బీఎం గిరీష్ అనే వ్యక్తి మృతి చెందడంతో అతని భార్యకు రాష్ట్ర ప్రభుత్వం వైఎస్సార్‌బీమా కింద రూ.లక్ష మంజూరు చేసింది. బీమా సొమ్మును శుక్రవారం వైఎస్సార్‌సీపీ పట్టణ కన్వీనర్ బాధితురాలు నాగరత్నమ్మకు అందజేశారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు రఘు, రామక్రిష్ణ, ఖలందర్, లోకేష్ పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో మధ్యారాధన సేవ


రాఘవేంద్రస్వామి

రాయదుర్గం టౌన్: పట్టణంలోని కోటలో ఉన్న రాఘవేంద్రస్వామి ఆలయంలో స్వామి ఆరాధనోత్సవాల్లో భాగంగా శుక్రవారం మధ్యారాధాన సేవ భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. భక్తులు హాజరై మొక్కులు తీర్చుకున్నారు. మధ్యాహ్నం అన్న సంతర్పణ నిర్వహించి సాయంత్రం భజన కార్యక్రమం, ప్రాకారోత్సవం చేపట్టారు. ఉత్సవాల్లో భాగంగా చివరి రోజు శనివారం ఉత్తర ఆరాధన సేవ నిర్వహించనున్నట్లు భక్త మండలి సభ్యులు తెలిపారు.

వీఆర్వోలు అందుబాటులో ఉండాలి

కూడేరు: వీఆర్వోలు మీ పరిధిలోని సచివాలయాల్లో ప్రజలు, రైతులకు అందుబాటులో ఉండాలని తహసీల్దార్ శేషారెడ్డి ఆదేశించారు. శుక్రవారం ఆయన తన చాంబర్‌లో వీఆర్వోలు, గ్రామ సర్వేయర్లు, సచివాలయ డిజిటల్ అసిస్టెంట్లతో సమావేశం నిర్వహించారు. ప్రజలు సంతకాల కోసం ఇబ్బంది పడకూడదన్నారు. సమావేశాలుంటేనే తహసీల్దార్ కార్యాలయానికి హాజరు కావాలన్నారు. సర్వేయర్లు అందుబాటులో ఉండి రీ సర్వే పక్కాగా కొనసాగేలా చూడాలన్నారు. కార్యక్రమంలో ఆర్ఐ ప్రసన్న కుమార్, రీసర్వే డీటీ విజయకుమార్ తదితరులు పాల్గొన్నారు.

కళాశాల అభివృద్ధికి విరాళం


ప్రిన్సిపాల్‌కు రూ.లక్ష చెక్కును అందిస్తున్న ఎయిర్‌ఫోర్స్ విశ్రాంత అధికారి వెంకటస్వామి

ఉరవకొండ: స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల అభివృద్ధికి పట్టణానికి చెందిన ఎయిర్‌ఫోర్స్ విశ్రాంత అధికారి పి.వెంకటస్వామి శుక్రవారం రూ.లక్ష విరాళం అందించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ రామకృష్ణ మాట్లాడుతూ రూ.లక్షను ల్యాబ్‌లో కంప్యూటర్ల కొనుగోలుకు వినియోగిస్తామన్నారు. అనంతరం దాతను ప్రిన్సిపాల్ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ అరుణ జ్యోతి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ వెంకటరాముడు, డాక్టర్ చంద్రశేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కురుబ మల్లప్పకు భగవత రత్న అవార్డు



కళ్యాణదుర్గం రూరల్: మండలంలోని గోళ్ల గ్రామానికి చెందిన డాక్టర్ కురుబ మల్లప్ప భగవత రత్న అవార్డుకు ఎంపికయ్యారు. ఈనెల 7న హైదారాబాద్ లోని రవీంద్ర భారతిలో ఆయనకు అవార్డు అందజేయడంతో పాటు సత్కారం చేయనున్నారు. కాగా మల్లప్ప కళ్యాణదుర్గంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కాంట్రాక్టు తెలుగు అధ్యాపకుడిగా విధులు నిర్వహిస్తున్నారు. అవార్డుకు ఎంపికైన ఆయనను గ్రామస్తులు అభినందించారు.

మద్యం రవాణా చేస్తే కఠిన చర్యలు


మద్యాన్ని పరిశీలిస్తున్న అడిషనల్ ఎస్పీ రామకృష్ణ

ఉరవకొండ: కర్ణాటక నుంచి మద్యం అక్రమ రవాణా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అడిషనల్ ఎస్పీ రామకృష్ణ హెచ్చరించారు. శుక్రవారం ఉరవకొండ స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో పరిధిలో వివిధ కేసుల్లో పట్టుబడిన మద్యాన్ని ఆయన పర్యవేక్షణలో ధ్వంసం చేశారు. 12 కేసుల్లో పట్టుబడిన 1136 టెట్రా ప్యాకెట్లు, 35 ఎంహెచ్, ఓడ్కా బ్యాటిళ్లను ధ్వంసం చేశారు. ఈసందర్భంగా జిల్లా ఎన్‌ఫోర్స్‌మెంట్ సూపరింటెండెంట్ రవికుమార్‌తో కలిసి ఆయన మాట్లాడుతూ కర్ణాటక నుంచి అక్రమ మద్యానికి అడ్డుకట్ట వేయడానికి చెక్‌పోస్టుల వద్ద నిఘా పెంచుతామన్నారు. గ్రామాల్లో బెల్టుషాపులు లేకుండా చర్యలు తీసుకుంటామన్నారు కార్యక్రమంలో ఉరవకొండ సెబ్ ఎస్ఐ మారుతీరావు తదితరులు పాల్గొన్నారు.

వైద్య రంగంలో విప్లవాత్మక మార్పులు

- ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి
- రూ.2 కోట్ల వ్యయంతో వైఎస్సార్ అర్బన్ హెల్త్ క్లినిక్‌లు ప్రారంభం


గౌడ లేఔట్‌లో అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్‌ను ప్రారంభిస్తున్న విప్ కాపు


ఆహా క్యాంటీన్‌ను ప్రారంభిస్తున్న ప్రభుత్వ విప్ కాపురామచంద్రారెడ్డి

రాయదుర్గం: రాష్ట్రంలో వైద్య, ఆరోగ్య రంగంలో విప్లవాత్మక మార్పులు చోటుచేసుకున్నాయని, చరిత్రలో ఎన్నడూ లేని విధంగా పేదలకు ప్రభుత్వాస్పత్రుల్లో కార్పొరేట్ తరహా వైద్య సేవలు అందేలా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గొప్ప సంస్కరణలకు శ్రీకారం చుట్టారని ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి కొనియాడారు. శుక్రవారం పట్టణంలోని బీటీపీ, గౌడ ఇందిరమ్మ లౌఔట్లలో సుమారు రూ.2 కోట్ల వ్యయంతో నిర్మించిన ప్రైమరీ అర్బన్ హెల్త్ సెంటర్లను వైఎస్సార్‌సీపీ రైతు విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌని ఉపేంద్రారెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ పొరాళ్ల శిల్ప, వైస్ చైర్మన్లు శ్రీనివాస్‌యాదవ్, వలీబాషా, ఏపీ హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ ఇల్లూరి శ్రీనివాసులు, ఎస్సీసెల్ రాష్ట్ర కార్యదర్శి గోవిందు, డిప్యూటీ డీఎంఅండ్‌హెచ్ఓ సుజాత, కమిషనర్ దివాకర్‌రెడ్డి, డీపీఎంఓ చెన్నకేశవులు, కౌన్సిలర్లు శారద, పైతోట సంజీవ, భీమనపల్లి నాగవేణితో కలసి విప్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో విప్ కాపు మాట్లాడారు.. దేశంలోనే ఏపీలో మాత్రమే ప్రభుత్వ ఆస్పత్రుల్లో అత్యుత్తమ సేవలు అందుబాటులోకి వచ్చాయన్నారు. ప్రతి 25 వేల మంది జనాభాకు ఒక అర్బన్ హెల్త్ సెంటర్ నిర్మాణానికి సీఎం శ్రీకారం చుట్టారన్నారు. ప్రతి గ్రామంలో హెల్త్ సెంటర్లకు పక్కా భవన నిర్మాణాలు కొనసాగుతున్నాయన్నారు. ఆస్పత్రుల అభివృద్ధి కోసం నాడు–నేడు ద్వారా రూ.16 వేల కోట్లు ఖర్చుచేసిన ఘనత సీఎం జగన్ కే దక్కుతుందన్నారు.

టీడీపీ హయాంలో మందు బిళ్లలు దొరకని పరిస్థితి..

టీడీపీ హయాంలో ప్రభుత్వ ఆస్పత్రులను పట్టించుకోలేదన్నారు. జబ్బు ఏదైనా సరే కార్పొరేట్ ఆస్పత్రి తలుపు తట్టి వేల రూపాయలు తగలేయాల్సి వచ్చేదన్నారు. ఆఖరకు అవసరానికి తగ్గట్టుగా మందుబిళ్లలు కూడా దొరికేవి కాదన్నారు. నాడు ఆ పరిస్థితులన్నింటినీ సీఎం జగన్ మార్చేశారన్నారు. టీడీపీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబుకు ఎన్నికలు దగ్గర కొస్తేనే పేదలు గుర్తుకొస్తారని, సాధ్యం కాని హామీలివ్వడం, ప్రజలందరినీ మోసం చేయడం ఆయనకు వెన్నతో పెట్టిన విద్యగా మారిపోయిందని విప్ కాపు ఎద్దేవా చేశారు. ఆయన మాటలు నమ్మితే తినేకూటిలో మట్టివేసుకున్నట్టవుతుందని హితవు పలికారు. నమ్మకం లేని వాడు చంద్రబాబు, మాటిస్తే నిలుపుకునే వ్యక్తి జగన్ అనే విషయాన్ని గుర్తించుకోవాలన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, వార్డు ఇన్‌చార్జులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

అక్కా చెల్లమ్మల ఆర్థికాభివృద్ధికి పెద్దపీట

రాయదుర్గంటౌన్: పొదుపు సంఘాల అక్కాచెల్లమ్మల ఆర్థికాభివృద్ధికి సంక్షేమ పథకాలతో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అండగా ఉన్నట్లు ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి అన్నారు. పట్టణానికి రాకపోకలు సాగించే పేద ప్రజల కోసం పొదుపు మహిళల ఆధ్వర్యంలో చౌకగా భోజనం అందించే విధంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్ 'ఆహా క్యాంటీన్'లను ఏర్పాటుకు శ్రీకారం చుట్టారన్నారు. శుక్రవారం పట్టణంలోని ఎంపీడీఓ కాంప్లెక్స్ ఎదురుగా పొదుపు మహిళల పట్టణ సమాఖ్య, మెప్మా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆహా క్యాంటీన్‌ను మున్సిపల్ చైర్‌పర్సన్ పొరాళ్ల శిల్ప, ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ చైర్‌పర్సన్ కాపు భారతి, వైఎస్సార్ సీపీ రైతు విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌని ఉపేంద్రారెడ్డి, కమిషనర్ దివాకర్‌రెడ్డి, మెప్మా పట్టణ సమాఖ్య అధ్యక్షురాలు పార్వతితో కలసి విప్ ప్రారంభించారు. విప్ మాట్లాడుతూ ఆహా క్యాంటీన్‌లో సరమైన ధరలకు అందించే అల్పాహారం, మినీ మీల్స్‌ను పేదలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్లు శ్రీనివాసయాదవ్, ఏపీ హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ ఇల్లూరి శ్రీనివాసులు, కౌన్సిలర్లు శ్రీలక్ష్మి, గౌని లావణ్య, పొరాళ్ల గోవిందరాజులు, డిష్ గోవిందు, పైతోట సంజీవప్ప, శ్రీనివాసరెడ్డి, పెద్ద వన్నూరుస్వామి, ఫకృద్దీన్, కోఆప్షన్ సభ్యులు శ్రీనివాసులు, నజీర్, కాంట్రాక్టర్లు కొత్తపల్లి సత్యనారాయణరెడ్డి, నేత్రపల్లి కాంతారెడ్డి, మెప్మా టీఎంసీ నారాయణరెడ్డి, మెప్మా సీఓలు సంధ్య, కిరణ్మయి, లక్ష్మి, వార్డు ఇన్‌చార్జ్‌లు,పాల్గొన్నారు.

సచివాలయాలతో గ్రామ స్వరాజ్యం

డి హీరేహాళ్(రాయదుర్గం): గాంధీ కలలు గన్న గ్రామ స్వరాజ్యం సాకారం కావాలన్న తపనతోనే గ్రామ సచివాలయ వ్యవస్థకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అంకురార్పణ చేశారని ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి అన్నారు. శుక్రవారం డి హీరేహాళ్–2 సచివాలయాన్ని సర్పంచ్ హెచ్.లక్ష్మి, జెడ్పీటీసీ హసీనబాను, మార్కెట్‌యార్డ్ చైర్మన్ భోజరాజ్‌నాయక్, పార్టీ మండల కన్వీనర్ ఎం.వన్నూర్‌స్వామి, పీఆర్ డీఈ రామమోహన్‌రెడ్డి, జిల్లా స్టీరింగ్ కమిటీ సభ్యుడు రవీంద్రానాథ్‌రెడ్డితో కలసి విప్ ప్రారంభించారు. విప్ మాట్లాడుతూ సంక్షేమ పథకాలు కొనసాగాలంటే సీఎం జగన్‌ను మళ్లీ ఆశీర్వదించాలన్నారు. టీడీపీ నాయకుల మోసపూర్తి వాగ్దానాలు నమ్మవద్దన్నారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ లింగప్ప, ఎంపీడీఓ భాస్కర్‌బాబు, తహసీల్దార్ ఈశ్వర్‌రెడ్డి, డీటీ బసవకుమార్, సర్పంచులు మల్లికార్జున శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీటీసీ దురుగమ్మ, సుజి మహేష్, నాయకులు రహంతుల్లా, సింగాడి జగదీష్, మంజు, తొండే వెంకటేశులు పాల్గొన్నారు.

టీడీపీ నుంచి వైఎస్సార్‌సీపీలో చేరిక


కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న ప్రభుత్వ విప్ కాపురామచంద్రారెడ్డి

బొమ్మనహాళ్: మండలంలోని ఉద్దేహాళ్ గ్రామానికి చెందిన 20 మంది టీడీపీ క్రియాశీలక కుటుంబాలు వైఎస్సార్‌సీపీ పార్టీలోకి చేరాయి. టీడీపీకి చెందిన సిద్ధిగేరి కురుబ మల్లప్ప, కురుబ మత్తన్న, కురుబ శ్రీనివాసులు, జగదీష్, కురుబ లక్ష్మన్న, కురుబ ఏకాంత్, కురుబ మహేష్ తదితరులకు శుక్రవారం ప్రభుత్వ విప్ కాపురామచంద్రారెడ్డి కండువా కప్పి పార్టీకిలోకి ఆహ్వానించారు. విప్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి పరిపాలన మెచ్చి వీరు టీడీపీని వీడి వైఎస్సార్‌సీపీలోకి చేరారన్నారు. కార్యక్రమంలో పార్టీ మండల కన్వీనర్ ఈశ్వరరెడ్డి, సీనియర్ నేత చంద్రశేఖర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ ప్రసాద్‌రెడ్డి, మాజీ సర్పంచ్ కోటేశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నేడు మంత్రి పర్యటన

బ్రహ్మసముద్రం: బ్రహ్మసముద్రం పంచాయతీ పరిధిలోని తిప్పయ్యదొడ్డి గ్రామంలో నూతనంగా నిర్మించిన అంగన్‌వాడీ భవనాన్ని శనివారం ప్రారంభించనున్నారు. కార్యక్రమానికి రాష్ట్ర స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ఉషశ్రీచరణ్ ముఖ్యఅతిథిగా హాజరు కానున్నట్లు మంత్రి కార్యాలయ ప్రతినిధులు శుక్రవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. మండలంలోని ప్రజాప్రతినిధులు, వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని ఆ పార్టీ మండల కన్వీనర్ బసవరాజు కోరారు.

రూ.30 కోట్ల బకాయిల విడుదల

- సీఎంకు ధన్యవాదాలు తెలిపిన ఎమ్మెల్సీ శివరామిరెడ్డి

అనంతపురం రూరల్/ఉరవకొండ: సత్యసాయి తాగునీటి సరఫరా పథకానికి సంబంధించి పంచాయతీలు చెల్లించాల్సిన బకాయిలు విడుదలయ్యాయి. కార్మికులు, అధికారులు సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంతో రూ.30 కోట్ల బకాయిలను శుక్రవారం ప్రభుత్వం విడుదల చేసింది. నీటి సరఫరా ఆగిపోయి ప్రజలు పడుతున్న ఇబ్బందులు, కార్మికుల సమస్యను ఎమ్మెల్సీ శివరామిరెడ్డి కూడా సీఎం జగన్, ఆర్‌డబ్ల్యూఎస్ చీఫ్ ఇంజినీర్ కృష్ణారెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. బకాయిలు మంజూరు చేయడంతో ఎమ్మెల్సీ శివరామిరెడ్డి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

జగనన్న కాలనీలో నిర్మాణాల పరిశీలన

కళ్యాణదుర్గం రూరల్: మండలంలోని గోళ్ల పంచాయతీలో ఉన్న జగనన్న కాలనీలో శుక్రవారం ఎంపీడీఓ సాలమాన్ నిర్మాణంలో ఉన్న ఇంటి పనులను పరిశీలించారు. ఎంపీడీఓ మాట్లాడుతూ లబ్ధిదారులు ఇంటి నిర్మాణాలు వేగవంతం చేయాలన్నారు. ఈకార్యక్రమంలో సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

కూడేరు: కూడేరులోని జగనన్న కాలనీలో శుక్రవారం మండల స్పెషల్ ఆఫీసర్ సత్యనారాయణ చౌదరి పర్యటించి ఇళ్ల నిర్మాణాలను పరిశీలించారు. తొందరగా నిర్మాణాలు చేపట్టి సొంతింటి కల సాకారం చేసుకోవాలని ఆయన సూచించారు. ఎంపీడీఓ ఎంకే బాషా, హౌసింగ్ ఏఈ శేఖర్, ఇంజినీరింగ్ అసిస్టెంట్లు , వలంటీర్లు పాల్గొన్నారు.

వ్యవసాయ సలహా మండలి సమావేశం

విడపనకల్లు: మండలంలోని వేల్పుమడుగు ఆర్‌బీకేలో మండల వ్యవసాయాధికారి పెన్నయ్య ఆధ్వర్యంలో శుక్రవారం గ్రామ స్థాయిలో వ్యవసాయ సలహా మండలి సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఖరీఫ్‌లో సాగు చేసిన పంటలపై రైతులతో వ్యవసాయాధికారులు చర్చించారు. కార్యక్రమంలో సచివాలయ, ఆర్‌బీకే సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

ఆర్టీసీ స్థలాల లీజుకు టెండర్ల ఆహ్వానం

కళ్యాణదుర్గం రూరల్: కళ్యాణదుర్గం డిపో పరిధిలోని ఖాళీగా ఉన్న ఆర్టీసీ స్థలాలను ఐదు సంవత్సరాలు లీజుకు ఇవ్వడానికి టెండర్లు ఆహ్వానిస్తున్నామని డీఎం రామచంద్ర శుక్రవారం తెలిపారు. కంబదూరు బస్టాండ్ ఆవరణలో ఓపెన్ స్పేస్ స్టాల్స్, ఆత్మకూరు బస్టాండ్ ఆవరణలో రెండు స్టాల్స్, ఖాళీ స్థలం, కళ్యాణదుర్గం బస్టాండ్‌లో మూడు స్టాల్స్, ఖాళీ స్థలం లీజుకు ఇస్తామన్నారు. ఆసక్తి ఉన్న వ్యాపారులు ఈ నెల 12లోగా డిపోలో సంప్రదించాలన్నారు.

దోమల నివారణకు చర్యలు

ఉరవకొండ: డెంగీ, మలేరియా వ్యాధులు ప్రబలించే దోమల నివారణకు పట్టణంలో మురికినీరు నిల్వ ఉన్న చెరువులు, కుంటల్లో గంబూషియా చేపలను అధికారులు వదిలారు. స్థానిక మల్లేశ్వర స్వామి ఆలయం వద్ద ఉన్న కుంట, శివరామిరెడ్డి కాలనీతో పాటు తదితర వార్డుల్లో ఉరవకొండ మలేరియా సబ్ యూనిట్ అధికారి కోదండరామిరెడ్డి ఆధ్వర్యంలో సర్పంచ్ లలితమ్మ, ఉపసర్పంచ్ వన్నప్ప, ఎంపీడీఓ అమృతరాజ్, సీఐ హరినాథ్, ఈఓ గౌస్‌సాహెబ్, పంచాయతీ రాజ్ విభాగం జిల్లా అధ్యక్షులు బసవరాజు, వార్డు సభ్యులు వశికేరి మల్లికార్జున వేలాది చేపలు విడుదల చేశారు.

బాల్య వివాహాలు భవితకు అవరోధాలు


మాట్లాడుతున్న డీఎస్పీ బి.శ్రీనివాసులు

కంబదూరు: బాల్య వివాహాలు వల్ల చిన్నారుల బంగారు భవిష్యత్ నాశనమవుతుందని, అందుకే బాల్య వివాహాలకు స్వస్తి పిల్లలను చదివించాలని డీఎస్పీ బి.శ్రీనివాసులు సూచించారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో పోలీసు, ఐసీడీఎస్, ఆర్డీటీ ఆధ్వర్యంలో బాల్య వివాహాల నిర్మూలన, బాలల హక్కులు, లైంగిక వైధింపులపై అవగాహన సదస్సు నిర్వహించారు. డీఎస్పీ బి.శ్రీనివాసులు మాట్లాడుతూ బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమని, 18 సంవత్సరాలు నిండిన తర్వాతనే ఆడ పిల్లలకు పెళ్లి చేయాలన్నారు. బాల్య వివాహాలకు సహకరించిన వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.అలాగే బాలికలకు లైంగిక వేధింపులు ఎదురైతే నిర్భయంగా ఉన్నతాధికారులకు సమాచారమివ్వాలని సూచించారు. బాలికల విద్య కోసం రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిందని, తల్లిదండ్రులు పిల్లలను బడికి పంపించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఎస్ఐ రాజేష్, సచివాలయ మండల కన్వీనర్ సాకే గంగాధర్, సీడీపీఓ వనజ అక్కమ్మ, వైద్యాధికారి ప్రవీణ్‌కుమార్, ఏటీఎల్ నారాయణస్వామి, సీఓ భాగ్యనందస్వామి తదితరులు పాల్గొన్నారు.

బీబీ జైనబ్బీ దర్గా గుంబజ్‌పై కలశ ప్రతిష్ట


అమ్మవారి గుంబజ్ పై కలశాన్ని ఊరేగింపుగా తీసుకెళుతున్న దృశ్యం

ఉరవకొండ: జిల్లాలో ప్రసిద్ధిగాంచిన హజరత్ బీబీ జైనబ్బీ అమ్మవారి దర్గాపై ఉన్న గుంబజ్(గోపురం)పై కలశ ప్రతిష్ట మహోత్సవం భక్తిశ్రద్ధలతో శుక్రవారం నిర్వహించారు. దర్గా కమిటీ గౌరవ సలహాదారుడు పామిడి జాకీర్ తన సొంత ఖర్చులతో 40 కేజీల ఇత్తడితో రూ.లక్ష వినియోగించి కలశాన్ని తయారు చేయించారు. కలశాన్ని దర్గా కమిటీ అధ్యక్షుడు హోతూరుబాషా, కార్యదర్శి జీఎంఎస్ షాకీర్, కోశాధికారి జెండాజిలాన్, ఉపాధ్యక్షులు బ్యాళ్ల ప్రసాద్, జాయింట్‌సెక్రెటరీ తాషాఖాదర్‌బాషా, గౌరవ సలహాదారులు అయ్యర్‌దాదు, వన్నూర్ సాబ్, బేల్దార్‌శర్మాస్, వడ్లసలీం, గంగవరంశర్మాస్, ప్రతాప్‌రెడ్డిల ఆధ్వర్యంలో అమ్మవారి జీవసమాధి వద్ద ఉంచి ప్రత్యేక ప్రార్థనల అనంతరం పామిడి జాకీర్ చేతుల మీదుగా గుంబజ్ పై అమర్చారు. అనంతరం వందలాది మంది భక్తులకు అన్నదానం నిర్వహించారు.

పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం

రాయదుర్గం రూరల్: పౌష్టికాహారం తోనే సంపూర్ణ ఆరోగ్యం సాధ్యమని ఐసీడీఎస్ సీడీపీఓ ప్రభావతి అన్నారు. మండలంలోని 74 ఉడేగోళం అంగన్‌వాడీ కేంద్రం–1 లో సూపర్‌వైజర్ ఈశ్వరమ్మ అధ్యక్షతన శుక్రవారం నిర్వహించిన పౌష్టికాహార మాసోత్సవాల్లో ఆమె ముఖ్యఅతిథిగా హాజరై పోషక విలువలతో కూడిన ఆహారం తీసుకుంటే కలిగే విలువలను గర్భిణీలు, బాలింతలకు వివరించారు. సెప్టెంబర్ 1 నుంచి 30వ తేదీ వరకు పౌష్టికాహార మాసోత్సవాలు నిర్వహిస్తున్నట్లు ఆమె తెలిపారు. మహిళలు గర్భం దాల్చినప్పటి నుంచి కాన్పు అయ్యే వరకు సంపూర్ణ పౌష్టికాహారాన్ని అందించడం ద్వారా ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ గా తీర్చిదిద్దాలన్న సంకల్పంతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి నాణ్యతతో కూడిన డా.వైఎస్సార్ సంపూర్ణపోషణ కిట్ల పంపిణీకి శ్రీకారం చుట్టారన్నారు. కార్యక్రమంలో ఏఎన్ఎం వినోదమ్మ, జీఎంఎస్‌కే పార్వతి, హెల్త్ మేల్ వర్కర్ దివాకర్, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

కళ్యాణదుర్గం: గర్భిణులు, చిన్నారులకు పౌష్టికాహారం తప్పనిసరి అని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సుధారాణి సూచించారు. మండలంలోని ముద్దినాయన పల్లిలో శుక్రవారం పౌష్టికాహార మాసోత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్య సిబ్బంది, సచివాలయ సిబ్బందితో కలిసి పోషకాహారంపై ర్యాలీ చేపట్టారు. కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, రామక్రిష్ణారెడ్డి, సుజాత, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

తెల్లవారుజామునే తలుపుతట్టిన పింఛన్

రాయదుర్గంటౌన్/గుమ్మఘట్ట/ఉరవకొండ/విడపనకల్లు: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విప్లవాత్మక మార్పులతో పేదల జీవితాల్లో మార్పు మొదలైంది. సచివాలయ వ్యవస్థతో ప్రతినెలా మొదటి రోజు తెల్లవారు జాము నుంచే వలంటీర్లు లబ్ధిదారుల ఇంటి తలుపు తట్టి వైఎస్సార్ పింఛన్ కానుక అందిస్తున్నారు. రాయదుర్గం పట్టణంలో మొత్తం 6,615 మందికి పింఛన్లను పంపిణీ చేయాల్సి ఉండగా మొదటి రోజు శుక్రవారం సాయంత్రం నాటికి 85.10 శాతం మందికి పింఛన్లను పంపిణీ చేసినట్లు మున్సిపల్ కమిషనర్ దివాకర్‌రెడ్డి తెలిపారు. అలాగే గుమ్మఘట్ట మండలవ్యాప్తంగా 6123 మంది పింఛన్‌దారులుండగా శుక్రవారం 4299 మందికి నగదును అందించినట్లు ఎంపీడీఓ నరసింహమూర్తి తెలిపారు. ఉరవకొండ పట్టణంలోని 1, 2, 3, 4, 5 సచివాలయాల పరిధిలో లబ్ధిదారులకు నూతన పింఛన్లలను అధికారులతో కలిసి ప్రజాప్రతినిధులు పంపిణీ చేశారు. ఎంపీపీ చందా చంద్రమ్మ, జెడ్పీటీసీ ఏసీ పార్వతమ్మ, సర్పంచ్ లలితమ్మ, ఉపసర్పంచ్ వన్నప్ప తదితరులు పాల్గొన్నారు. అలాగే విడపనకల్లు మండలంలోని పాల్తూరు, హావళిగి,కరకుముక్కల,గడేకల్లు తదితర గ్రామాల్లో నూతనంగా మంజూరైన పింఛన్లను వైఎస్సార్‌సీపీ నాయకులు ఎంపీటీసీలు, సర్పంచుల చేతుల మీదుగా శుక్రవారం పంపిణీ చేశారు.మండలం వ్యాప్తంగా దాదాపు 254 నూతన పింఛన్లు మంజూరు అయినట్లు ఎంపీడీఓ తెలిపారు. పాల్తూరులో ఎంపీటీసీలు శివగౌడు, దాసరి వెంకటేశులు,సర్పంచు బీవ్లారాణి,సచివాలయ సిబ్బంది, అధ్వర్యంలో పింఛన్‌దారులు సంబరాలు చేశారు.

సంక్షిప్త సమాచారం

పాఠశాలలకు సామగ్రి మంజూరు

గుమ్మఘట్ట: మండల వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలకు సామగ్రి మంజూరైనట్లు ఎంఈఓ–2 రామచంద్ర తెలిపారు. ప్రభుత్వ ప్రవేశపెట్టిన జగనన్న గోరుముద్ద పథకానికి సంబంధించి 116 డస్ట్‌బిన్‌లు, 55 బకెట్లు, 173 జగ్గులు మండల విద్యావనరుల కేంద్రంలో ఉంచామన్నారు. పాఠశాలలకు త్వరలోనే సామగ్రిని అందజేస్తామన్నారు. పాఠశాలలు పరిశుభ్రంగా వుంచేందుకు ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన తెలిపారు.

సజావుగా వాహనాల వేలం

ఉరవకొండ: సెబ్ పరిధిలోని వివిధ కేసుల్లో పట్టుబడిన 15 వాహనాలను శుక్రవారం జిల్లా ఎన్‌ఫోర్స్‌మెంట్ సూపరింటెండెంట్ రవికుమార్, ఇన్‌స్పెక్టర్ మారుతీరావు అధ్వర్యంలో వేలం నిర్వహించారు. వాహనాలకు ప్రభుత్వం 1.83లక్షల ధర నిర్ణయించగా, వేలం ద్వారా రూ.2,33,000 వచ్చింది. దీంతో పాటు జీఎస్టీ ద్వారా రూ.41,940 మొత్తం 2,74,940 ఆదాయం వచ్చినట్లు సెబ్ అధికారులు తెలిపారు.

భక్తిశ్రద్ధలతో లక్ష్మీనారాయణస్వామి పూజ


సామూహిక పూజలో పాల్గొన్న మహిళలు

రాయదుర్గంటౌన్: పట్టణంలోని లక్ష్మీనారాయణ స్వామి ఆలయంలో శ్రావణ శుక్రవారాన్ని పురస్కరించుకుని చక్రరాజా సమేత లక్ష్మీనారాయణ పూజను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. మహిళలు హాజరై పూజలు చేశారు.

ఉత్సవాల పోస్టర్ల విడుదల

రాయదుర్గం: పట్టణంలోని ప్రసిద్ధి చెందిన సంతాన వేణుగోపాలస్వామి ఉత్సవాలను జయప్రదం చేసేలా కలసికట్టుగా కృషి చేద్దామని విప్ కాపు రామచంద్రారెడ్డి సూచించారు. శుక్రవారం స్థానిక రోడ్లు, భవనాల శాఖ అతిథి గృహంలో వైఎస్సార్‌సీపీ రైతు విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌని ఉపేంద్రారెడ్డి, యాదవసంఘం నాయకుల ఆధ్వర్యంలో జన్మాష్టమి ఉత్సవాల పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా విప్ కాపు వారితో మాట్లాడారు.. ఈ నెల 7న నిర్వహించే వేడుకల పట్ల ఆరా తీశారు. యాదవ సంఘం అధ్యక్షుడు మేకల శ్రీనివాసులు, ఉపాధ్యక్షుడు ప్రసాద్, మున్సిపల్ వైస్ చైర్మన్ శ్రీనివాస్‌యాదవ్, కౌన్సిలర్లు శ్రీలక్ష్మి, డిష్ గోవిందు, గంగాధర, సంఘం నాయకులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు ఆటల పోటీలు

కణేకల్లు: స్థానిక జెడ్పీ బాలుర హైస్కూల్ క్రీడామైదానంలో ఉపాధ్యాయుల ఆటల పోటీలు ఉత్సాహంగా... ఉల్లాసంగా సాగాయి. టీచర్స్ డే పురస్కరించుకొని ఏపీటీఎఫ్ ఆధ్వర్యంలో శుక్రవారం ఆటల పోటీలు నిర్వహించారు. ఆటల పోటీలను ఏపీటీఎఫ్ రాష్ట్ర కార్యవర్గసభ్యుడు టి.శేషారెడ్డి ప్రారంభించారు. ఉపాధ్యాయినులు టెన్నికాయిట్, మ్యూజికల్ చేర్ ఆటల పోటీల్లో పాల్గొనగా... ఉపాధ్యాయులు క్రికెట్, రన్నింగ్, షాట్‌పుట్, షటిల్ ఆటల పోటీల్లో పాల్గొన్నారు. క్రికెట్‌లో కణేకల్లు జెడ్పీ హైస్కూల్ జట్టుపై మాల్యం జట్టు విజయం సాధించింది. ఏపీటీఎఫ్ మండల అధ్యక్షుడు అస్లాం, ప్రధాన కార్యదర్శి గోపాల్‌రెడ్డి, సహాయ కార్యదర్శులు వెంకటేశులు, శివారెడ్డి పాల్గొన్నారు.

గణపతి విగ్రహాల ఏర్పాటుకు అనుమతి లేదు

కూడేరు: మండలంలోని అరవకూరు, కూడేరు, కొర్రకోడు, పి.నాగిరెడ్డిపల్లి గ్రామాల్లో వినాయక చవితిని పురస్కరించుకొని గణపతి విగ్రహాల ఏర్పాటుకు అనుమతి లేదని ఎస్ఐ సత్యనారాయణ శుక్రవారం తెలిపారు. ఇటీవల పీర్ల పండగ సందర్భంగా ఈ గ్రామాల్లో కొందరు వ్యక్తులు ఘర్షణకు దిగారన్నారు. మళ్లీ శాంతి భద్రతలకు విఘాతం కల్గకుండా ఉండేందుకే అనుమతివ్వడం లేదనన్నారు. మిగిలిన గ్రామస్తులు తప్పనిసరిగా అనుమతి తీసుకొనే విగ్రహాలు ఏర్పాటు చేసుకోవాలని ఆయన సూచించారు.

యువకుడి ఆత్మహత్య

కళ్యాణదుర్గం రూరల్: మండలంలోని బోరంపల్లికి చెందిన చిదానంద (22) తండ్రి మందలించాడని పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. పోలీసులు తెలిపిన మేరకు.. మేఘనాథ్, శాంతమ్మ దంపతులకు ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు. కూతుళ్లకు వివాహాలు అయ్యాయి. చిన్న కుమారుడు చిదానంద ఆటో నడుపుతూ కుటుంబానికి చేదోడుగా ఉండేవాడు. గత నెల 30న తండ్రి కుమారుడిని మాట వినలేదని మందలించాడు. మనస్థాపంతో చంద్రశేఖర్ పురుగుల మందు తాగాడు. కుటుంబసభ్యులు కళ్యాణదుర్గం ప్రభుత్వాస్పత్రికి తరలించారు.డాక్టర్ల సూచనల మేరకు అనంతపురంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. గత రెండు రోజులుగా చికిత్సపొందుతూ శుక్రవారం యువకుడు మృతిచెందాడు.

కౌలు రైతు ఆత్మహత్య

విడపనకల్లు: మండలంలోని పెద్ద కొట్టాలపల్లికి చెందిన కౌలు రైతు ఆత్మహత్య చేసుకున్న సంఘటన శుక్రవారం వెలుగులోకి వచ్చింది. విడపనకల్లు ఎస్ఐ తిప్పయ్య నాయక్ తెలిపిన వివరాలు మేరకు.. పెద్ద కొట్టాలపల్లి గ్రామానికి చెందిన కౌలు రైతు దేవేంద్ర (63) రెండు రోజుల కిందట ఇల్లు వదిలి వెళ్లిపోయాడే. భార్య హంపమ్మ బంధువులతో కలిసి భర్త కోసం గాలించింది. రెండు రోజుల తరువాత గ్రామ శివారులో ఉన్న బావిలో శవమై కనిపించాడు. ఘటనపై పోలీసులు విచారణ చేయగా ..దేవేంద్రకు రూ.5లక్షలు అప్పు ఉందని, అప్పుల బాధ తాళలేక ఆత్మహత్య చేసుకున్నాడని భార్య తెలిపింది. ఈ ఏడాది కూడా కౌలుకు ఐదు ఎకరాలు మిరప సాగు చేశాడని బంధువులు తెలిపారు. భార్య ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. బావి వద్దనే పోలీసులు పంచనామా నిర్వహించి మృతదేహాన్ని బంధువులకు అప్పగించారు.

ప్రైవేటు పాఠశాలల కరస్పాండెంట్ల సమావేశం

రాయదుర్గంటౌన్: పట్టణంలోని శ్రీవాణి ఇంగ్లిష్ మీడియం హైస్కూల్‌లో ఏపీ అన్ ఎయిడెడ్ స్కూల్ మేనేజ్‌మెంట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం నియోజకవర్గంలోని ప్రైవేటు పాఠశాలల కరస్పాండెంట్ల సమావేశం నిర్వహించారు. సమావేశానికి అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు కుసుమ పుల్లారెడ్డి, రాష్ట్ర కోఆర్డినేటర్ రామిరెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షుడు సుబ్బారెడ్డి, జిల్లా కోశాధికారి ఇక్బాల్ హాజరై సమస్యలు, ఇతర విషయాలపై చర్చించారు. కార్పొరేట్‌కు ధీటుగా ప్రైవేటు స్కూళ్లలో విద్యా ప్రమాణాలు పెంచుకోవాల్సిన ఆవశ్యకత ఉందని సూచించారు. సంఘటితంగా ముందుకెళ్లి సమస్యల పరిష్కరించుకోవాలన్నారు. నియోజకవర్గ ప్రైవేటు స్కూల్స్ అసోసియేషన్ అధ్యక్షుడు అత్తావుల్లా, ప్రధాన కార్యదర్శి వన్నూరుస్వామి, రవికుమార్, వెంకటేశ్వరావు, నిరంజన్‌రెడ్డి, అయూబ్‌ఖాన్ పాల్గొన్నారు.

డ్రైనేజీ నిర్మాణం పరిశీలన

రాయదుర్గంటౌన్: పట్టణంలోని కణేకల్లు రోడ్డు శనీశ్వరాలయం వద్ద నిర్మిస్తున్న సీసీ డ్రైనేజీ నిర్మాణాన్ని శుక్రవారం మున్సిపల్ చైర్‌పర్సన్ పొరాళ్ల శిల్ప, కమిషనర్ దివాకర్‌రెడ్డి పరిశీలించారు. పనులను నాణ్యతగా చేపట్టాలని సూచించారు. డీఈ సురేష్, కౌన్సిలర్ శ్రీలక్ష్మి, వార్డు ఇన్‌చార్జ్ పొరాళ్ల శివకుమార్, రామాంజనేయులు పాల్గొన్నారు.